క్లుప్తంగా

దరఖాస్తు చేసుకోవాలి

భువనగిరిటౌన్ : స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ద్వారా నిర్వహించే పరీక్ష కు విద్యార్థినీ, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హను మంత రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్టాఫ్ సెలక్షన్ కమిషన్ కొరకు వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ఉన్న భారత ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు/విభాగాలు/సంస్థలు నివేదించిన వివిధ పోస్టులకు ప్రత్యక్ష నియామకం కోసం కమిషన్ ఓపెన్ కాంపిటీటివ్ కంప్యూటర్ ఆధారిత పరీక్షను ప్రాంతీయ సంచాలకులు రగుల్ కె. ఐ.ఏ.ఎస్., ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పోస్టుల వివరాలు, వయోపరిమితి, అవసరమైన విద్యార్హత, చెల్లించాల్సిన రుసుము, పరీక్షా పథకం, దరఖాస్తు చేసే విధానము కొరకు ఈ క్రింద సూచించిన వెబ్సైట్ లో పూర్తి సమాచారం వివరంగా ఇవ్వబడిందన్నారు. https://ssc.gov.in అందుబాటులో ఉందన్నారు. నోటిఫికేషన్ (https://ssc.gov.in/rhq& selection& post/rhq& post& details) లింక్ ఇవ్వడం జరిగిందన్నారు.దరఖాస్తులను కమిషన్ వెబ్‌సైట్ httpsssc.gov.in ద్వారా మాత్రమే ఆన్‌లైన్ మోడ్‌లో సమర్పించాలన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తులను సమర్పించడానికి చివరి తేదీ 23 06 2025 (23:00) గంటలు), ఆన్‌లైన్ ఫీజు చెల్లింపు చేయడానికి చివరి తేదీ 24.06.2025 (23:00 గంటలు)గా పేర్కొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు త్వరగా పూర్తిచేయాలి

భూదాన్‌పోచంపల్లి : డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు త్వరగా పూర్తిచేయాలని అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మండలంలోని పోచంపల్లి, జిబ్లక్‌పల్లి గ్రామాల్లో నిర్మించిన డబుల్‌బెడ్ ఇళ్లను బుధవారం పరిశీలించారు. ఇళ్లకు విద్యుత్, తాగునీరు, డ్రెయినేజీలను నిర్మించాలన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ పి. శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ భాస్కర్, మున్సిపల్ కమీషనర్ అంజన్‌రెడ్డి, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, హౌసింగ్ ఏఈ మేఘన పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి

ఆలేరురూరల్ : నాటిన మొక్కలను సంరక్షించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. బుధవారం ఆలేరు మున్సిపాలిటీ కమ్మగుడెంలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, వార్డు అధికారి నరసింహా, మాదవి, ఫిలిప్, ఆర్.పీలు, అన్నపూర్ణ, ధనలక్ష్మి, బాలకుమార్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చౌటుప్పల్ : చౌటుప్పల్, కొయ్యలగూడెంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లలో మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 6గంటల నుంచి 9గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ రాజుల సతీష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తంగడపల్లి, లక్కారం, కొయ్యలగూడెం, ఎల్లగిరి, ఎల్లంబావి గ్రామాల విద్యుత్ వినియోగదారులు గమనించి సిబ్బందికి సహకరించాలని కోరారు.

నేడు నీటి సరఫరాలో అంతరాయం

భువనగిరి : జిల్లాలోని పలు మండలాల్లోని గ్రామాలకు గోదావరి నీటి సరఫరాలో గురువారంర అంతరాయం ఏర్పడుతుందని మిషన్ భగీరథ జిల్లా కార్యనిర్వాహక ఇంజనీర్ కరుణాకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 6 గంటల నుంచి 20వ తేదీ వరకు నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. ఆత్మకూర్ మండలంలో 26, మోటకొండూరు మండలంలో 10, భువనగిరి మండలంలో 5, వలిగొండ మండలంలో 3 గ్రామాల్లో నీటి సరఫరా ఉండదన్నారు.

మంత్రి శ్రీధర్‌బాబుకు సన్మానం



మంత్రిని సన్మానిస్తున్న శ్రీనివాస్ రావు

వలిగొండ: టీపీసీసీ ప్రధానకార్యదర్శిగా నియమితులైన మండలంలోని టేకులసోమా రం గ్రామానికి చెందిన కసుభా శ్రీనివాస్ రా వు బుధవారం మంత్రి శ్రీధర్ బాబును, ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కలిశారు. ఈ సందర్భంగా వారిని సన్మానించారు.

కొనసాగుతున్న వందరోజుల యాక్షన్ ప్లాన్

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీలో వందరోజుల యాక్షన్ ప్లాన్ కొనసాగుతోంది. బుధవారం భువనగిరి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామలింగం తదితరులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తపై అవగాహన

మోత్కూరు : మున్సిపాలిటీలో వందరోజుల యాక్షన్ ప్లాన్ కొనసాగుతోంది. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో తడి, పొడి చెత్తపై ప్రజలకు మున్సిపల్ అధికారులు, సిబ్బంది అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు శ్రవణ్, వీరస్వామి, పారిశుద్ధ్య సిబ్బంది, మెప్మా సభ్యులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా మైదానం ఇలా.. ఆటలు ఆడేదెలా?

రామన్నపేట : మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాల క్రీడా మైదానం రాళ్ల రప్పలు, చెత్తతో నిండిపోయింది. ఈ క్రీడా మైదానంలో ప్రతి సీజన్‌లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. యాసంగి సీజన్‌లో కూడా ఈ మైదానాన్ని కొనుగోలు కేంద్రానికి ఉపయోగించారు. దీంతో రైతులు ధాన్యాన్ని ఆరబోసుకునేందుకు, ధాన్యపు రాశులపై కప్పిన టార్పాలిన్లు ఎగిరిపోకుండా పేర్చిన రాళ్లను తొలగించ లేదు. దీనికి తోడు ధాన్యం తూర్పాలు పట్టగా వచ్చిన చెత్తను అలాగే వదిలేశారు. దీంతో క్రీడా మైదానమంతా రాళ్ల రప్పలు, చెత్తతో నిండిపోయి విద్యార్థులు ఆటలు ఆడకోవడానికి వీలు లేకుండా ఉంది. సంబంధిత అధికారులు స్పందించి మైదానంలో పేరుకు రాళ్లను, చెత్తను తొలగించి చదును చేయాలని పలువురు కోరుతున్నారు.



రాళ్ల రప్పలతో అధ్వానంగా ఉన్న సిరిపురం ఉన్నత పాఠశాల క్రీడా మైదానం

పగలే విద్యుత్ వెలుగులు

భువనగిరిటౌన్ : విద్యుత్ వృథాను అరికట్టాలని ప్రభుత్వం చెబుతున్నా అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా పట్టపగలే వీధి దీపాలు వెలుగుతూ వారి నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్నాయి. భువనగిరి మున్సిపాలిటీలోని విద్యుత్ స్తంభాలకు ఉన్న లైట్లు పట్టపగలు వెలుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పట్టణంలోని ప్రగతినగర్‌లోని కృష్ణవేణి పాఠశాలకు ఎదురుగా ఉన్న విద్యుత్ స్తంభానికి ఉన్న రెండు లైట్లు పగలు, రాత్రి తేడా లేకుండా వెలుగుతుండడంతో వందలాది యూనిట్ల విద్యుత్ వృథా అవుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పదించి పగటిపూట విద్యత్ దీపాలు వెలుగకుండా తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



ప్రగతినగర్‌లో పగటిపూట విద్యుత్ స్తంభానికి వెలుగుతున్న లైట్లు

భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి

- అదనపు కలెక్టర్ వీరారెడ్డి

భువనగిరి : భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అనంతారం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సద్వినియోగం చేసుకుని భూ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అంజిరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంతో పాటు మండలంలోని దుప్పెల్లి గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. మండల కేంద్రంలో నిర్వహించిన సదస్సులో ఆర్డీఓ



భువనగిరి : రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

పాల్గొని మాట్లాడారు. రైతుల నుంచి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దశరథ, డిప్యూటీ తహసీల్దార్ పల్లవి, రెవెన్యూ అధికారులు మనోహర్, నగేష్, కర్ణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పొడిచేడులో..

మోత్కూరు : మండలంలోని పొడిచేడు గ్రామంలో



రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు పరిశీలిస్తున్న ఆర్డీఓ శేఖర్ రెడ్డి

బుధవారం భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పి.జ్యోతి మాట్లాడుతూ భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ఎం.ఉపేందర్, గిర్దవార్‌లు దాసరి శ్రీనివాస్, జె.సుమన్, సింగిల్‌విండో చైర్మన్ పి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : ప్రభుత్వ విప్

బొమ్మలరామారం : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని మేడిపల్లి గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్, సీసీరోడ్ల నిర్మాణాలకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. ప్రజా పాలనలో పేదోడి సొంతింటి కల సాకారం అవుతుందన్నారు. అనంతరం సల్లూరి మాధవి రామచంద్రయ్య ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బైసు రాజేష్, మండల అధ్యక్షుడు మల్లేష్, మోకు మధుసూదన్ రెడ్డి, చీర సత్యనారాయణ, రామిడి జంగారెడ్డి, భగవంత రెడ్డి, గోవింద్‌గౌడ్, సునీత, కవిత, భిక్షపతి, ముడుగు కుమార్, బాబు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఆరోపణలు

మోత్కూరు : ఆలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేస్తున్న అభివృద్ధి పనులను చూసి



ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్ అయిలయ్య

ఓర్వలేకనే ప్రతిపక్ష నాయకులు వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నూనెముంతల విమలవెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే ఇంట్లో పని చేస్తున్న వ్యక్తి సూసైడ్ చేసుకోవడంలో వ్యక్తిగత కారణాలు తప్పా ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం లేదన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రి స్థాయి పెంచాలని రాస్తారోకో



రామన్నపేటలో రాస్తారోకో చేస్తున్న సీపీఎం నాయకులు

రామన్నపేట : రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రి స్థాయిని వంద పడకలకు పెంచాలని.. ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం ఆస్పత్రి గేటు ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం చిట్యాల–భువనగిరిరోడ్డుపై రాస్తారోకో చేశారు. ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. తన పరిధిలోని సమస్యలను పదిరోజుల్లో పరిష్కరిస్తానని, మిగిలిన డిమాండ్లను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు. ఈ సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య మాట్లాడుతూ ఆస్పత్రి శిథిలావస్థకు చేరడంతో రోగులు, వైద్యులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బొడ్డుపల్లి వెంకటేశం, బల్గూరి అంజయ్య, వనం ఉపేందర్, బోయిని ఆనంద్, కందుల హన్మంత్, కల్లూరి నాగేష్, జంపాల అండాలు, నాగటి ఉపేందర్, బడుగు రమేష్, గన్నెబోయిన విజయ భాస్కర్, గొరిగె సోములు, ఆవనగంటి నాగేష్, బొడిగె రజిత, ఎండీ రషీద్, గాదె నరేందర్, మేడి గణేష్, వేముల సైదులు, తొల్పునూరి శ్రీనివాస్, అంబటి మల్లారెడ్డి, లెనిన్, జితేందర్, భిక్షం, వెంకటేశ్వర్లు, మల్లేశం, శ్రీనివాస్, ప్రసాద్, కొమ్ము అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

గొల్ల కురుమల సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : గొల్ల కురుమల సమస్యలు పరిష్కరించాలని గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండెబోయిన అయోధ్య యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం భువనగిరిలో ఏర్పాటు చేసిన ఆ సంఘం జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కుల వృత్తులను కాపాడేందుకు ప్రభుత్వం చర్య తీసుకోవాలన్నారు. అనంతరం ఆ సంఘం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దేశబోయిన సూర్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా జల్లి నరసింహ, ప్రధాన కార్యదర్శిగా సోము రమేష్, 15 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జంగ శ్రీనివాస్, చుక్కల బాలయ్య, గాజుల చంద్రయ్య,రాసాల మల్లేశం,శ్రీశైలం యాదవ్,బిట్కూరి బీరప్ప, పావిరాల శ్రీశైలం, బత్తుల పరిసరాములు,చాప అశోక్, బుడిగే నర్సింగరావు, మలుగ గౌరయ్య,బాల కొమురయ్య, కాకర్ల ఉపేందర్, దేశబోయిన నరసింహ, కడారి నరేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు

మోదీ పాలనలో దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి

భువనగిరి : మోదీ పాలనలో అన్నిరంగాల్లో దేశం అభివృద్ధి చెందుతుందని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఏలే చంద్రశేఖర్ అన్నారు. '11 సంవత్సరాల మోదీ పాలన – సంకల్పంతో సాకారం' కార్యక్రమాన్ని బుధవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. బీజేపీ పట్టణకమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో దళిత మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు వేముల అశోక్, పడమటి జగన్మోహన్‌రెడ్డి, చందా మహేందర్ గుప్తా, వైజయంతి, ఉమాశంకర్, డీఎల్ఎన్‌గౌడ్, శ్రీశైలం, సతీష్, కృష్ణచారి, భాస్కర్, వెంకటేష్, సత్యవతి పాల్గొన్నారు.

రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయం

ఆత్మకూరు(ఎం): రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయం బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, ప్రోగ్రాం కన్వీనర్ పీసరి తిరుమలరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పొన్నాల శ్రీనువాసరెడ్డి, రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య, జిల్లా కోశాధికారి జి. సోమనర్సయ్య, నరేష్ పాల్గొన్నారు.

పేదరికం లేని సమాజమే కేంద్రం లక్ష్యం

చౌటుప్పల్ : దేశంలో పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ఓబీసీ మోర్చా నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, యాదాద్రిభువనగిరి జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్ అన్నారు. పట్టణ కేంద్రంలో బుధవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ మండల, మున్సిపల్ అధ్యక్షులు కైరంకొండ అశోక్, కడారి కల్పనయాదవ్‌ల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు రమనగోని దీపిక, రిక్కల సుధాకర్‌రెడ్డి, కాయితి రమేష్, మునగాల తిరుపతిరెడ్డి, బాతరాజు సత్యం, చిరంజీవి, పోలోజు శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని వెల్మజాల గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని కో కన్వీనర్ చర్లపల్లి కార్తీక్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పకీర్ రాజేందర్‌రెడ్డి, విజయ భాస్కర్‌రెడ్డి, సంగి మల్లయ్య, తోటకూరి శ్రీకాంత్, పరమేశ్వరి, నవీన్, అవినాష్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఊట్కూరి అశోక్‌గౌడ్

ఆయిల్‌పామ్ సాగుపై రైతులు దృషి పెట్టాలి

తుర్కపల్లి : రైతులు ఆయిల్‌పామ్ సాగుపై దృషి పెట్టాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి సుభాషిణి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి ఆయిల్‌పామ్ తోటను పరిశీలించారు. మొదటి సారిగా వచ్చిన ఆయిల్‌పామ్ గెలల కోతను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి జి.స్నేహిత, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సింగిరెడ్డి నరసింహరెడ్డి, మాదవి, స్రవంతి, కవిత, ఆయిల్ ఫెడ్ మేనేజర్ ఖాజామొహిద్దీన్, ప్రవీణ్‌కుమార్, బోరెడ్డి రాంరెడ్డి, పడాల చంద్రం, కల్లూరి నరసింహ రెడ్డి, మౌనిక, జెస్సిక

మహిళలు రాజకీయంగా రాణించాలి



నియామకపత్రం అందుకుంటున్న భానుమతి

భూదాన్‌పోచంపల్లి : మహిళలు రాజకీయంగా రాణించాలని తెలంగాణ ప్రాంత పద్మశాలీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు గుంటుక రూప అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో పద్మశాలీ మహాజన సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ప్రాంత పద్మశాలీ మహిళా విభాగం పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా భోగ భానుమతి, ఉపాధ్యక్షురాలిగా గుర్రం హేమలత, ప్రధానకార్యదర్శిగా భారత కల్పన, కార్యవర్గసభ్యులుగా అప్పం చందన, గుండు రాజేశ్వరీ, ఏర్వ నీలమ్మ, వేముల భ్రమరాంబ, గోలి యాదమ్మను, రాష్ట్రకమిటీ సభ్యులుగా మెరుగు శశికళ, కర్నాటి అంజమ్మను ఎన్నుకుని నియామకపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు, పోచంపల్లి అర్బన్‌బ్యాంకు చైర్మన్ తడక రమేష్, మద్దూరి శశికళ, ఉపాధ్యక్షులు ఆడెపు శాంతి, కొండ స్వరూప, స్వప్నరాజ్, నోముల రేఖ, నాయకులు భోగ నర్సింహ, అంకం మురళి, చంద్రమౌళి, గంజి అంజయ్య పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు జరగకుండా చూడాలి

భువనగిరిటౌన్ : ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు జరగకుండా చూడాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్‌గౌడ్ అన్నారు. బీజేపీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ హనుమంతరావుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వాటా ఎంత వస్తుందో లబ్ధిదారులకు తెలియాజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, నాయకులు మెంబర్, వంగేటి విజయ్ భాస్కర్ రెడ్డి, ఏలే చంద్ర శేఖర్, పన్నాల చంద్ర శేఖర్, వైజయంతి, ఉమ శంకర్ రావు,పట్టణ అధ్యక్షుడు రత్నాపురం బలరాం, పట్నం కపిల్, దయ్యాలు కుమార్, మంగు నరసింహారావు, కృష్ణచారి, భాస్కర్, వాస నర్సింగ్ తు మ్మల నాగేష్, రావుల సంతు తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

పేదల పక్షాన సీపీఐ పోరాటం



మాట్లాడుతున్న గోద శ్రీరాములు

మోటకొండూర్: పేదల పక్షాన సీపీఐ పోరాడుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పార్టీ 4వ మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మోటకొండూర్ మండల కేంద్రంలో నేటికీ ప్రభుత్వ పక్కా భవనాలు లేకపోవడం విచారకరమన్నారు. పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్, రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నా రు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ, మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం, రేగు సిద్దయ్య, యానాల దామోదర్‌రెడ్డి, ఆలేటి బాలరాజు, ముసుకు పెంటారెడ్డి, మంచాల రాధమ్మ, క్లెంం కృష్ణ, బండి జంగమ్మ, చెక్క వెంకటేష్, ఎండీ ఇమ్రాన్, జక్క దయాకర్‌రెడ్డి, జివిలికపల్లి గణేష్, మల్లేష్ పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన పల్లె శ్రీనివాస్‌గౌడ్

ఆలేరు: టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియామకమైన పల్లె శ్రీనివాస్‌గౌడ్ బుధవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా శ్రీయాదగిరి లక్ష్మీనర్సింహ స్వామి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఆయన వెంట నాయకులు జిన్నా హరినాథ్‌రెడ్డి, బండినాగన్న ఉన్నారు.



మంత్రికి లడ్డూ ప్రసాదం అందజేస్తున్న శ్రీనివాస్‌గౌడ్

భవిత కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : భవిత కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్పలత అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో స్పెషల్ టీచర్ బో య శ్రీనివాసులు, ఐఈఆర్‌పీ సుధామణి తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు అండగా ఉంటా



పాఠశాల యాజమాన్యానికి విద్యార్థుల ఫీజు చెల్లిస్తున్న పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్

భువనగిరి : పేద కుటుంబాలకు అండగా ఉంటానని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్ అన్నారు. మండలంలో చందుపట్ల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గుర్రం భిక్షపతి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. బుధవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మృతుడి ఇద్దరు కుమార్తెల పాఠశాల ఫీజు రూ. 60వేలను పాఠశాల యాజమాన్యానికి అందజేశారు. పదవ తరగతి పూర్తయ్యే వరకు బుక్స్, ఫీజు చెల్లిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వల్లందాస్ ఆదినారాయణ, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల వెంకటేష్, బింగి భిక్షపతి, శ్రీధర్, చిన్నం వెంకటేష్, జమ్ముల కుమార్, చిన్న పిల్లయ్య, జనార్దన్, భిక్షపతి, శ్రీను, రాములు, నరేష్‌రెడ్డి, పులి రాజు, చిన్నం రవికుమార్, జగదీష్ పాల్గొన్నారు.

అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ అందించాలి

అడ్డగూడూరు : అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ అందించా లని విద్యుత్ డీఈ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మండల అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్‌స్టేషన్‌లకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కిందికి ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లను గుర్తించి వాటిని సరిచేసి మూగజీవాలను మృతి చెందకుండా చర్య తీసుకోవాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దన్నారు. కార్యక్రమంలో ఏఈలు ఉమారాణి, ప్రభాకర్‌రెడ్డి, లైన్‌మన్, మోత్కూర్ జేఏఓ నాగేశ్వరావు పాల్గొన్నారు.

గుర్తింపు లేని పాఠశాలలపై చర్య తీసుకోవాలి

యాదగిరిగుట్ట: ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలలపై చర్య తీసుకోవాలని కోరుతూ ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల ఆధ్వర్యంలో బుధవారం డీఈఓ కార్యాలయ ఏడీ ప్రశాంత్‌రెడ్డి, ఎంఈఓ శరత్ యామినికి వినతిపత్రం అందజేశారు. హైదరాబాద్ డిఫెన్స్ అ కాడమీ అని బోర్డు పెట్టి మోసం చేస్తున్నారని డీ ఈ ఓకు వివరించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో పాఠశాలల కరస్పాండెంట్లు రాంరెడ్డి, భాస్కర్‌గౌడ్, దుర్గాప్రసాద్, ప్రభాకర్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్ ఉన్నా రు.

చౌటుప్పల్ : ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే భవన నిర్మాణాలను చేపట్టిన వివిధ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ యువజన విభాగం, బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహరెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నలపరాజు రమేష్, ఒంటెద్దు లింగస్వామి, గంగదేవి శివ, నోముల సుకుమార్ రెడ్డి, మహ్మద్ అలీ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పాల సంఘం చైర్మన్‌గా మావిడాల సోమయ్య

ఆలేరు రూరల్ : మండలంలోని రాఘవాపురం గ్రామంలో బుధవారం సురభి పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ చైర్మన్‌గా మామిడాల సోమయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మావిడాల మామిడాల ప్రవీణ్, గంగరబోయిన బాలమణి, సోమయ్య పాల్గొన్నారు.

మోత్కూరు సీఐగా వెంకటేశ్వర్లు

మోత్కూరు : మోత్కూరు సీఐగా వెంకటేశ్వర్లను నియమిస్తూ రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మోత్కూరు ఎస్ఐ నాగరాజును ఇటీవల అంబర్‌పేట పోలీస్ హెడ్ క్వార్టర్స్‌కు అటాచ్ చేశారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు కోరె పుష్ప, ఎలిమినేటి మురళీకృష్ణల ఇళ్ల నిర్మాణ పనులకు బుధవారం స్థానిక నాయకులు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి , పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మాజీ జెడ్పీటీసీ పి. పూర్ణచందర్‌రాజు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్, నాయకులు బత్తిని ఉప్పలయ్య, చిత్తార్ల అనిల్ పాల్గొన్నారు.

భువనగిరి పట్టణ సీఐకి పరామర్శ

ఆలేరు: భువనగిరి పట్టణ సీఐ రమేష్ తండ్రి లక్ష్మయ్య ఇటీవల మృతిచెందారు. ఆలేరు మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య బుధవారం సూర్యాపేట జిల్లా చెన్నకేశవపురంలోని సీఐ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. లక్ష్మయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

వాటర్‌ప్లాంట్ ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని గౌస్‌కొండ గ్రామంలో దివీస్ పరిశ్రమ సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్‌ను బుధవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు మర్రి పాండురెడ్డి, నాయకులు గొంగిడి వెంకట్‌రెడ్డి, నోముల శ్రీనివాస్‌రెడ్డి, మద్ది తశ్వాంత్‌రెడ్డి, దోసపాటి రవి, కొయ్యడ బాలరాజు, బాలకృష్ణ, రాంరెడ్డి, రెహన్యరెడ్డి, రాజు, శ్రీధర్‌గౌడ్, గోపి పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

భువనగిరి : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి అన్నారు. క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన మండల స్థాయి ఎంపిక పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ సెక్రటరీ దశరథరెడ్డి, ప్రధానోపాధ్యాయులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు అందజేత

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని యాదగిరిపల్లి నల్లపోచమ్మవాడ ఎంపీపీఎస్ విద్యార్థులకు ఎరుకల చైతన్య గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్సై సైదులు, ప్రధానోపాధ్యాయులు కె.శంకర్ రెడ్డి, ఏఏపీసీ చైర్మన్ తీగల భాగ్యమ్మ, జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం నారాయణ, ఏఎస్సై కృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతిపాదనను విరమించుకోవాలి

మోత్కూరు: మండలంలోని పాలడుగు గ్రామంలో గల దళితులకు ఇచ్చిన ప్రభుత్వ భూమి నుంచి దారి ఇవ్వాలన్న ప్రతిపాదనను విరమించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండ మడుగు నర్సింహ డిమాండ్ చేశారు. బుధవారం పాలడుగు లో దళిత కుటుంబాలకు ఇచ్చిన ప్రభుత్వ భూమిని వ్యవసాయ కార్మిక సంఘం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘాల ఆధ్వర్యంలో సందర్శించి పరిశీలన చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి, దుబ్బ లింగం, మాటూరి బాలరాజు, గుండు వెంకటనర్సు, చంద్రయ్య, దడిపల్లి ప్రభాకర్, శేఖర్, బాలరాజు గౌడ్ పాల్గొన్నారు.